# ఆలుమగలు

పాత్రలు : రాజు :
వసంత : రాజుభార్య
లక్ష్మి : వసంత తల్లి
కామేశం : వసంత అన్నయ్య
కాలం : వర్తమానం
స్థలం : రాజు అద్దెకొంప.

రాజు : నేనంటే నీకో నలుసులా కనుపిస్తున్నా కదూ వసంతా ! మాటకు మాట జవాబు - అంతకంతకు మితిమీరిపోయి మగవాణ్ణి ధిక్కరించుతున్నావ్ కూడా.

వసం : మీరే కామోసు, నోరు మూసుకుని కూర్చుంటున్నారు. మనుషులమై పుట్టేక ఆమాత్రం మాట్లాడమటండీ !

రాజు : యీ అధికప్రసంగమే వద్దంటున్నా - ఏం ? అందరు యిల్లాళ్ళు నీలాగే భర్తను యెదిరిస్తున్నారా ?

వసం : మీ దృష్టిలో నా తప్పులే అగుపడుతుంటయ్. 'తప్పు లెన్నువారు తమ తప్పు లెరుగ' రన్నట్లు మీ విషయం చూసుకోరేం ! మీలాగే అందరు మగాళ్ళు భార్యను వేపుకు తింటున్నారా ?

రాజు : అయితే నేను నిన్ను వేపుకు తింటున్నానన్న మాట.

వసం : కాక మరేవిటి? ఎప్పుడూ యేదో తప్పుపట్టుకుని ఒహటే వుపన్యాసం దంచుతారు. ప్రతీ చిన్న విషయానిక్కూడా.

రాజు : తప్పేం లేకుండా నే వూరికనే తప్పు పట్టుతున్నానంటావా ? అయినా కట్టుకున్న భార్యను ఆమాత్రం దిద్దే అధికారం కూడా భర్తకు లేదన్నమాట ?

వసం : మీలా యెవరూ మగువలమీద యెప్పుడూ మూలుక్కుని మూతివిరుచుకొని వుండటంలేదు.

రాజు : ఎవరుంటున్నారో లేదో నీకెలా తెలుస్తుంది? ఇంతకూ భగవంతు డెంత నిపుణతతో నిన్ను పుట్టించాడో నన్ను వేధించమని. (విసుగ్గా) యీ సుగుణాల రాశిని నా మెడకు చుట్టాడు.

వసం : మీరే గామోసు మహా గుణవంతులు. నా దురదృష్టంకొద్దీ, నన్ను మీ మెడకు కట్టారు...

రాజు : లేకపోతే - నాకు మరి కరువైపోతుంది నీలాంటి సతీలలామ.

వసం : నిజమే ! ముమ్మాటికీ దొరకదు. మీ ఆస్థిపాస్తులు, మీ వుద్యోగం చూసి యెవ్వరిస్తారు ?

రాజు : మీ వాళ్లు యెలా యిచ్చారంటావ్ ?

వసం : అక్కడే పప్పులో కాలేశారంటా. దగ్గర సంబంధమని, అరమరలుండక హాయిగా జీవితం గడిచిపోతుందని ఆశతో యిచ్చారు. వారికేం పోయింది. ఇప్పుడు నే ననుభవిస్తున్నా.

రాజు : పాపం: మీ వాళ్లు కనికరించి నాకు ముడికట్టేరు. వాళ్ళిచ్చిన యీ కట్నాలు కానుకల కాసపడి యింకెవరైనా జమీందారు వచ్చేస్తాడనుకున్నావా ?

వసం : ఎంతమంది రాలేదు! వాళ్లనందర్నీ నిరాకరించారు మీ రున్నారన్న ధైర్యంతో మానాన్నగారు.

## శ్రీ ముద్దంశెట్టి హనుమంతరావు

రాజు : నేనేం ప్రబతిమ లాడలేదుకదూ! నువ్వే నా భార్యగా కావాలని, లేకపోతే నాప్రాణాలు సహితం నిలువవని ప్రతిన జేయలేదు కదూ——

వసం : మీ రలా అంటారని నాకు తెలుసు - యివన్నీ బయటకు లాగి యెత్తిపొడవటానికి నేనేం తప్పు చేశానని...?

రాజు : తప్పులున్నాయి గనుక నేఅనటం వచ్చింది.

వసం : అదే యేవిటో నేనూ చెప్పమంటున్నా -

రాజు : వెటకారంగా యెదురుప్రశ్నలు వేయటం తప్పుకాదూ ?

వసం : నేం చేసిన పనంతా మీకు వెటకారంగానే కనుపిస్తుంది. మీ రెన్నన్నా నోరుమూసుకుని వూరుకోమంటారన్న మాట.

రాజు : ఔను ! నువ్వెందు కూరుకుంటావ్ ! మాటకు మాట జవాబిచ్చి మొగుణ్ణి యెదుర్కొంటావుగాని——

వసం : పల్లెటూరి దానికి బుద్ధులుచెప్పినట్టు నాకు చెప్తారేవిటి?

రాజు : ఇప్పుడే భరించలేకపోతున్నా- కొద్దిపాటి యింగ్లీషు చదివివున్నట్టయితే నన్ను యేడుచెరువులనీళ్ళు త్రాగించి వుందువు.

వసం : ఆ చదువు రాకే కదూ - పదిసార్లు మీచేత మాటలు కాయవలసి వస్తోంది. ఆ మాత్రం చదువు వుంటే నాకేం ఖర్మ !

రాజు : చదువుంటే పెళ్ళి మానేసి వుద్యోగం చేద్దువు గావాలి. నేను చెప్పిందంతా యెగతాళిలావుంటుంది నీకు. వెనుక తాళం వేస్తుంటాడు మీఅన్నయ్య, నే నెన్నిసార్లు చెప్తున్నా పుస్తకం యేమన్నా ముడుతున్నావా ?

వసం : యింటిపనులతో సతమతమైపోతూ వుంటే చదువుకోటానికి తీరిక వుండొద్దూ !

రాజు: రోజంతా పనితో వేగిపోతున్నా వన్నమాట ! నేను పదిగంటలకు ఆఫీసుకి పోయిన తరువాత యేంచేస్తున్నావో ఓసారి చెప్పు. శ్రద్ధగా వింటాను - (చేతులు వెనుక వేసుకుంటాడు).

వసం : నాకు మరి పనులు లేవనుకుంటున్నారా ?

రాజు : అవే చెప్పమంటున్నా.

వసం : శ్రీరామ దగ్గరినుండి, చిత్తగించిన వరకు యెవడు చెప్పగలడు ?

రాజు : అసలు చెప్పేందుకు చేసిన పనులుంటేగా...పడక తప్పిస్తే...

వసం : ఇదొహటి బాగా దొరికింది. మాటాడితే పడకుంటానంటారు. అందుకే మా అన్నయ్య అంటుంటాడు - మీతో సహచరిణిగా జీవితం గడపటం కష్టమని.

రాజు : నాకు తెలుసు-మీ అన్నయ్యకు, నీకూ, నా అభిప్రాయాలన్నీ మట్టిబుర్రలో పుట్టవల్సినవనీ, నేనో చవటననీ వుంటుంది. నిజమే ! మీ కంతకంటె తెల్సిందేముంది ? మీ అన్నయ్య వుద్యోగం, వూరుమీది షికారు, పడక తప్పిస్తే, యే ఒక్కపనైనా చేస్తున్నాడా? అవే నీకూ మప్పుతున్నాడు. అతడు నన్నేమన్నా, యెన్ని వుపన్యాసాలిచ్చినా నే నంతగా పట్టించుకోనని పాపం, అతనికి తెలీదు.

వసం : నన్ను వేధించటం కాకుండా, మా అన్నయ్య నెందుకు యెత్తిపొడుస్తారు?

రాజు : తప్పయింది-క్షమిస్తారనుకుంటా. (వెళ్ళి కుర్చీలో కూర్చుని పేపరు చదువుతుంటాడు.)

వసం : మీతో వాదించే బదులు వూరుకోవటం వుత్తమం.

రాజు : (పేపరు మడతపెట్టి) వాదించమని నేను చెప్పావా ?

వసం: లేదు బాబూ! లేదు!! నేనే వుండలేక వాదిస్తున్నా. ప్రతి చిన్న విషయాన్ని ఓ పెద్ద కథగా తయారుచేస్తారు. పోనీగాని... మా అన్నయ్య వచ్చాడిందాక.

రాజు: అలాగా! వచ్చి మరింకేం చెప్పాడు? వంట మానేయమని చెప్ప లేదూ? అది కూడా నువ్వు యెందుకు చేయాలి?

వసం: అంతా మీకో హాస్యంలావుంటుంది. వాడెందుకలా చెప్తాడు? చెప్తే మాత్రం నేను చేస్తానా?

రాజు: ఏమో! అన్నీ యెలా అతని సలహా ననుసరించి చేస్తున్నావో, యిదీ అలాగే ఆచరణలో పెడతావేమోనని—

వసం: (చీదరించుకుంటూ) వూరుకుందురూ - ఎప్పుడూ వేళాకోళమే - ఔనుగానీ, మా అమ్మ నన్నొకసారి రమ్మందిట.

రాజు: నేనూ అదే వూహించాను. వున్న వూర్లో అత్తవారుంటే అల్లుళ్ళకి చెంపపెట్టే. చీటికి మాటికి పిలుపులు - లేకపోతే నువ్వు బయలుదేరటం - యీ రిక్షాలకు పొయ్యలేక చస్తున్నా. కనీసం ఓ రెండు, మూడు రూపాయలయినా నెల బడ్జెట్టులో కలపాలి రిక్షాలకు.

వసం: నే నెప్పుడెళ్ళాను గనుక! కోపంగావుంటే సరి - అన్నీ పాత విషయాలు కెలుకుతారు. యీ ఒక్కసారీ వెళ్ళనివ్వండి. మళ్ళీ చూస్తారుగా నెలరోజుల వరకు ఆ వూసెత్తుతానేమో!

రాజు: నీ యిష్టం వసంతా; నేను వద్దంటే మాత్రం మానేస్తావా?

వసం: మానేక వీలవుతుందా?

రాజు: పాపం! భర్త ఆజ్ఞానుసారం ప్రవర్తించే పతివ్రతవు మరి - వెళ్ళు.

వసం: మీరు రేపు ఆఫీసుకి పోయేటప్పుడే వస్తాను.

రాజు: నేనే తీసుక వెళ్ళాలన్నమాట.

వసం: మరేం...? (నవ్వుకుంటూ పోతూంది)




## 2-వ రంగం

[వసంత కన్నవారిల్లు. వసంత, తల్లి లక్ష్మి ప్రక్కన కూర్చుని వుంటుంది. కామేశం మంచంమీద కూర్చునివుంటాడు]

కామేశం: నాకు తెలుసు చెల్లీ! నీభర్త ప్రపంచంలో లేనివింత వ్యక్తి అని. అందరి అభిప్రాయాలూ ఒకలా వుంటే, అతని అభిప్రాయాలు విరుద్ధంగావుంటయ్- ఒకరు ఔనంటే అతడు కాదంటాడు. స్త్రీలచదువు గురించి మొన్న నాతో ఓ లెక్చరు దంచాడు. నువ్వు చదవక్షరం లేదని యేమయినా అంటున్నాడా చెల్లీ?

వసం: ఒకటా! ఎప్పుడూ ఎత్తిపొడుపు మాటలాడుతూనే వుంటారు. చదువురాని మొద్దునని, యింగ్లీషు వుత్తరమయినా చదవలేనని, వ్రాత బావుండదనీ నువ్వే యీ అశ్రద్ధకు కారణమని - యింకేమేమో అంటుంటారు.

లక్ష్మి: పోనీలేవే - ఆమాత్రం అనటానికి భర్తకి హక్కు లేదా? అలా అన్న తరువాతయినా చదువంటే శ్రద్ధ తీసుకుంటావేమో నన్న ఆశతో అని వుంటాడు.

కామే: నువ్వూరుకో అమ్మా! నువ్వే దినికంతటికీ కారకురాలవు - అతని పుట్టుపూర్వోత్తరాలు, ఆస్థిపాస్తులు, ప్రవర్తన, పూర్తిగా తెలిసికూడా చెల్లినిచ్చి పెళ్ళి చేయటానికి నీకు బుద్ధుంటేకదూ?

లక్ష్మి: నువ్వింకా చిన్నవాడివిరా కామేశం - ఏం తక్కువయిందతనికి నిక్షేపంలాంటి కుర్రాడు. వుద్యోగం చేసుకుంటున్నాడు. చెడుఅలవాట్లేవీ లేవు. అంతకంటె కావలసిందేవిటీ? ధనం శాశ్వతమా?

కామే: అవన్నీ బాగానే వున్న [illegible] కానీ గొప్ప అనుమానపు మనిషి- [illegible]



పద్మప్రియ

—కె. భాగేశ్వర శర్మగారి లినోకట్ చిత్రం.

# ఆలుమగలు

బయట అడుగు పెట్టనివ్వను. మళ్ళీ అన్నీ హిరణ్యాక్షవరాలే! పెళ్ళాం అందంగా వుండాలి. చదువుకోవాలి. ఎవరితో మాట్లాడకూడదు. యింకెన్నో వున్నయ్. అవన్నీ చెబితే పెద్ద కథలా తయారవుతుంది.

లక్ష్మి: ఇందులో తప్పేం వుంది? మనమేం యింగ్లీషువాళ్ళమా! భార్యల్ని బయట త్రిప్పటానికి? నీకు తెలీదుగాని, మా నాన్నసలు వీధిముఖం చూడనిచ్చేవారు కాదు.

కామే: అవన్నీ పూర్వపు చాదస్తపు రోజులమ్మా.

వసం: నేనిప్పుడు రావటం ఆయనకేం యిష్టం లేదమ్మా! చూడకూడదూ — నే నొచ్చి రెండురోజు లయిందా? ఒక్కసారైనా తొంగిచూడలేదు. ఇవ్వాళ వస్తారనుకుంటూ తీసుకుపోవటానికి. అత్తవారిల్లు యీ వూర్లోనే వుండటం ఆయనకి మహా బాధగా వుందట - అంతేనా! రిక్షాలకు పోయలేక చస్తున్నారట కూడాను.

కామే: (కోపంగా) మహా గొప్ప సంబంధం చేశావమ్మా! ప్రతీ విషయానికీ పేచీలే—తరుణం మించిపోయింది, మరేం చేస్తాం? చేతులు కాలినతరువాత ఆకులు పట్టుకుంటే మాత్రం యేం లాభం?

లక్ష్మి: నీకేం తెలుసులేరా! ఆలుమగల మధ్య అనేకం వుంటాయి. దీని తెలివితక్కువతనంవల్ల చెప్పుతుందిగాని అలా చెప్పకూడదు. అందుకే అతనంటాడు.

కామే: నువ్వెప్పుడూ అతన్ని వెనకేసుకొస్తుంటావులే అమ్మా—

వసం: మాట కెదురుచెప్పకూడదట. యేమన్నా నోరుమూసుకుని వూరుకోవాలిట.

కామే: అడగటం మర్చిపోయాను— యెప్పుడైనా చెయ్యిచేసుకుంటాడా చెల్లీ?

వసం: (ఏదో చెప్పబోతుంది.)

లక్ష్మి: నీకెందుకవన్నీ కామేశం— నీమానాన నువ్వు పడుకో (కూతురువేపు తిరిగి) నీకింకా చిన్నతనమమ్మాయీ... నువ్వలా యే సంగతీ యెవ్వరితోనూ చెప్పకూడదు. నీకంతగా కష్టమనిపిస్తే నేను ఒంటరిగా వున్నప్పుడు నాతో చెప్పు. అయినా రాజా అంత మూర్ఖంగా ప్రవర్తించడు.

వసం: ఎప్పుడూ యెత్తిపొడుపుమాటలంటారమ్మా - యెలాభరించేది?

లక్ష్మి: అంత పౌరుషమున్నదానవయితే యేదో చదువుకోకూడదూ?

వసం: చదువుకోవటంతో సరిపోయిందా - రాతబాగుచేసుకోవాలట, వారు వ్రాసినకథలు బాగాదిద్ది మళ్ళీ వ్రాయాలట.

లక్ష్మి: అలాచేస్తే నీకొచ్చిన నష్టం యేమిటిట అంటా.

కామే: బావుంది తను కథలు రాస్తాడని భార్య రాత బాగు చేసుకోవాలన్న మాట!

లక్ష్మి: నువ్వూరుకోరా మధ్య నువ్వేమిటి?

కామే: అది కాదమ్మా! యెందుకు దాన్నలా వేధించుకు తినటం అంటా.

[రాజు గేటు తలుపుతీసుకొని లోపల ప్రవేశించటం వసంత చూస్తుంది]

వసం: [మెల్లగా] అమ్మా! వస్తున్నారే...

కామే: ఏమోయ్! యేమిటీలా దయచేశావ్ - రెండురోజులనుండి రావటానికి తీరిక చిక్కలేదేమో (నవ్వుతాడు)

రాజు: (నవ్వుతూ) వూరంతా తిరిగి

తిరిగి కాళ్ళు నొప్పులెట్టాయి. అందుకే రాలేకపోయాను. మరేం అనుకోకేం.

కామే: (చిత్తయిపోయి) ఒహో! (పూరుకుంటాడు)

లక్ష్మి: ఏంబాబూ! ఒక్కసారైనా తొంగిచూశావు కాదు యీ రెండురోజుల్లో.

రాజు: వీలు చిక్కిందికాదత్తయ్యా.

వసం: ఏదో యివ్వాళ తీసుకపోవాలని వచ్చారు (నవ్వుతుంది)

రాజు: వుండాలంటే వుండు.

లక్ష్మి: ఒకవూళ్లో వున్నాం కాబట్టి యిలావస్తూ పోతూవుంటుంది. పైవూళ్లో వుంటే ఎప్పుడో ఓసారి వస్తుంది.

రాజు: నే ననుకున్నట్టే చెప్పిందన్న

(56-వ పేజీ చూడండి)




HBS. 9-X52 TL

ఇరాస్మిక్ కంపెని లిమిటెడ్, లండన్‌వారి తరఫున ఇండియాలో తయారుచేయబడినది